# గ్రామోన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత సైకిళ్ళ పంపిణీ పథకం–2010– ఫలితాలు.

మొదట అనుకున్న 1000 సైకిళ్ళు కాక 1247 సైకిళ్ళు మంజూరు
కాళ్ళ అవిటితనం వున్న 40 మంది విద్యార్థులకు  మూడు–చక్రాల బళ్ళు
మొత్తం 33 లక్షల ఖర్చు.

Read In English

## గ్రామోన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత సైకిళ్ళ పంపిణీ పథకం ఫలితాలు.

మొదట అనుకున్న 1000 సైకిళ్ళు కాక 1247 సైకిళ్ళు మంజూరు
కాళ్ళ అవిటితనం వున్న 40 మంది విద్యార్థులకు  మూడు–చక్రాల బళ్ళు
మొత్తం 33 లక్షల ఖర్చు.

గ్రామోన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత సైకిళ్ళ పంపిణీ పథకంలో మేం ప్రకటించిన గడువు, జూన్ 15–30ల మధ్యలో మొత్తం 86 దరఖాస్తులు అందాయి. దాదాపు 1800 సైకిళ్ళకై జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు సిఫారసులు పంపించారు.

మొదట మేం అనుకున్నట్టు స్కూలుకు 20 చొప్పున 50 స్కూళ్ళకు కాక, అన్ని స్కూళ్ళల్లోనూ, ఎక్కడికక్కడ వీలైనంతలో, విద్యార్థుల మార్కులు, విద్యార్థులు నడవాల్సిన దూరాలు, వారి వారి కుటుంబ పరిస్థితులూ దృష్టిలో పెట్టుకుని ఇంచుమించు అన్ని బడులకూ కూడా 10 నుండి 20 సైకిళ్ళ వరకూ (ఒకే ఒక్క  పాఠశాలకు 10 కన్నా తక్కువ వున్నాయి)  మంజూరు చేసి 76 స్కూళ్ళ పేరున, వాటి ఖరీదు డ్రాఫ్ట్ రూపేణా హైదరాబాదులో మా రెసిడెంట్ కోఆర్డినేటర్కు పంపించడం పూర్తయింది.  మేం

అనుకున్నట్టు 1000 సైకిళ్ళు కాక 1251 సైకిళ్ళు ఇవ్వడం జరిగింది. ఇందుకు అయిన ఖర్చు 32 లక్షల రూపాయలు.

ఇంతే కాక, ఖమ్మం జిల్లాలోని 40 గ్రామాలలో, చిరాగ్ అనే సంస్థ ఎంచుకున్న 40 మంది కాళ్ళ అవిటితనం వున్న విద్యార్థులకై, చేతితో నడిపే మూడు చక్రాల బళ్ళు ఇచ్చేందుకు సగం ఖర్చు ఇచ్చాం. ఇందుకు గాను లక్ష రూపాయలు అయ్యింది.

సైకిళ్ళు అందుకుంటున్న పిల్లలలకు ఈ సంవత్సరం అక్టోబర్, 2 అనగా గాంధీ జయంతి నాడు, నిరాడంబరమైన ఏర్పాట్లు చేసి వాటిని పంచిపెట్టమని ప్రధానోపాధ్యాయులను కోరాం.

జిల్లాల వారీగా వచ్చిన దరఖాస్తులు/ఇచ్చిన సైకిళ్ళు ఇలా వున్నాయ్.

Table of District-wise applications received/Bicycles Granted)

| **జిల్లా (Districts)** | **వచ్చిన దరఖాస్తులు (Applications Received)** | **ఇచ్చిన సైకిళ్ళు (Bicycles Granted)** |
|---|---|---|
| ఆదిలాబాద్ (Adilabad) | 5 | 84 |
| అనంతపూర్(Anantapur) | 4 | 57 |
| చిత్తూరు(Chittore) | 4 | 52 |
| తూర్పు గోదావరి(East Godavari) | 7 | 92 |
| గుంటూర్(Guntur) | 5 | 68 |
| కడప(Kadapah) | 6 | 91 |
| కరీంనగర్(Karimnagar) | 9 | 132 |
| కృష్ణ)Krishna) | 4 | 43 |
| ఖమ్మం(Khammam) | 4 | 66 |
| కర్నూల్ (Kurnool) | 2 | 31 |
| మహబూబ్ నగర్(Mahaboobnagar) | 4 | 61 |
| మెదక్(Medak) | 6 | 77 |

| | | |
|---|---|---|
| నల్గొండ Nalgonda) | 4 | 67 |
| నెల్లూరు(Nellore) | 1 | 11 |
| ప్రకాశం(Prakasam) | 2 | 29 |
| శ్రీకాకుళం(Srikakulam) | 3 | 50 |
| విశాఖపట్నం(Visakhapatnam) | 1 | 11 |
| విజయనగరం(Vizianagaram) | 3 | 45 |
| వరంగల్(Warangal) | 6 | 92 |
| పశ్చిమ గోదావరి(West Godavari | 5 | 82 |
| రంగా రెడ్డి(Ranga Reddy) | 1 | 10 |
| మొత్తం (Total) | 86 | 1251 |

(నిజామాబాదు నుండి దరఖాస్తులు అందలేదు).

ప్రాంతాల వారీగా: తెలంగాణా: 47.08%
రాయలసీమ :19.34%
కోస్తా ఆంధ్ర: 33.58%